

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 170 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 21, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# తబాదాలపై.. తగువులాట !

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యోగుల బదిలీలలో ఎక్కడ లేని అక్రమాలు ఎక్కడ లేని అవకతవకలు దాపురిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన అనుమానాలను వ్యక్తపరిచారు.గతంలో 317 జీవో ఆధారంగా ఉద్యోగ బదిలీలు జరగగా అందులో విపరీతమైన అక్రమాలు జరిగాయని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు మనోవేదన చెందగా కొన్నిచోట్ల ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు సమ్మెలు లాంటి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు జరిగాయని గుర్తుకు చేశారు.చాలా చోట్ల స్పౌజ్ కేసుకు సంబంధించిన ఉద్యోగులు సుమారు 10 నుండి 12 సంవత్సరాలుగా ఒకే కార్యాలయాలలో మకాం వేసి ప్రతి కార్యాలయాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.అవినీతిని ఆస్వాదిస్తూ అక్రమాలను పెంచి పోషించడం కోసం అసాంఘిక శక్తుల రూపంలో ప్రభుత్వాల కార్యాలయాలలో చొరబడి ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని

- మిగతా 2లో..




ప్రభుత్వ వ్యవస్థలను పతనం చేస్తున్న అక్రమ బదిలీలు

విధుల నిర్వహణ కన్నా పదవులపైనే మక్కువ ఎక్కువ

ప్రతి శాఖలో తబాదాల కోసం డబ్బుల వ్యాపారం నడుస్తుంది

బదిలీల నిలుపుదల కోసం కోట్ల రూపాయలు కలెక్ట్ చేస్తున్నదెరరు !

రెవెన్యూ,భూకొలుతల శాఖలలో రెచ్చిపోతున్న అక్రమార్కులు

భూమి కొలతల కార్యాలయంలో అక్రమంగా కొనసాగుతున్న ఉద్యోగులు

వైద్య శాఖలోనైతే చెప్పడానికి వీలుపడదు

విద్య శాఖలో విపరీతమైన అసాంఘిక శక్తులు

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై తబాదాల వివరాలు తారుమారు

డబ్బులు పెడితే ఏదైనా సాధ్యమేనా

ప్రభుత్వ నియమాలను పాతర వేస్తున్న ఉన్నత అధికారులు

అక్రమార్కులకు పెద్దపీటవైస్తున్నారని వపరీతమైన నిందలు వస్తున్నాయి

317 జీవోకు విరుద్ధంగా డిప్యూటేషన్లను రద్దు చేయాలి

డాక్టర్ బరిగెల శివ




## కేయూలో అసలైన అసాంఘిక శక్తులెవరు

కేయూలో పెరిగిపోతున్న అసాంఘిక శక్తుల ఆగడాలు

సంవత్సరాల కాలంగా గర్ల్స్ హాస్టల్ సీసీ కెమెరాలు వాడుతున్న ఏడెళ్ళ మాజీ డైరెక్టర్.

మహిళ ఆచార్య, అధ్యాపకులను ఘోరంగా అవమానపరిచిన ఇస్తారి.

ఎస్సీ ఎస్టీ మహిళా అధ్యాపక ఆచార్యులను తీవ్రంగా కించపరచాడు.

అకుట్ గ్రూపులో మెసేజ్ పెట్టిన ఇస్తారని వెనకేసుకొస్తున్న అకుట్ ప్రెసిడెంట్ వెంకట్రామ్ రెడ్డి.

మెసేజ్ పెట్టినప్పుడు గ్రూపులో రిజిస్ట్రార్ ఉన్నాడంటూ తప్పించుకుంటున్నాడు.

అసాంఘిక శక్తులంటూ మహిళలపై తన అక్కాసు వెళ్లగకుతున్న ఇస్తారి.

కేయూ భూముల కబ్జాలను స్థానిక ఎమ్మెల్యే నాయినికి రుద్దుతున్న ఇస్తారి.

ఇస్తారి అవినీతి అక్రమాలు అసాంఘిక కార్యకలాపాలపై వెంకట్రామ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలి.

ఓఎస్డి పదవిని అడ్డం పెట్టుకొని అరాచకాలకు పాల్పడుతున్నాడు.

విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కఠినంగా శిక్షించాలి.

2




## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత

తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు

రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక

2



రూపాయి విలువ పడిపోకుండా

## ఆర్బీఐ కీలక నిర్ణయం

2

## బండి భగీరథ్ పోక్సో కేసు.. మరో సెక్షన్ ను జత చేసిన పోలీసులు

కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్చాఫ్ చేసిన భగీరథ్

ఫోన్ లోని డేటాను డిలీట్ చేసిన వైనం

సాక్ష్యాలను ధ్వంసం చేసిన సెక్షన్ జత చేసిన పోలీసులు

2





## రాష్ట్ర పోలీస్ శాఖకు సిఎం రేవంత్ కీలక సూచనలు

ప్రజా విశ్వాసమే లక్ష్యం.. ఆధునిక పోలీసింగ్‌కే ప్రాధాన్యం

పోలీసింగ్‌లో బాధ్యత పెరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి

మెరిట్ ఆధారంగా పోస్టింగ్స్ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశం

అవినీతి అధికారులను ఉపేక్షించబోమని హెచ్చరిక

రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లపై నిరంతర సమీక్ష

గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు

డ్రోన్ పోలీసింగ్, సీసీ కెమెరాల విస్తరణపై దృష్టి

ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్యూ ఆర్ కోడ్ ఫిర్యాదు వ్యవస్థ

ప్రజలకు వేధింపులు కలిగించే పోలీసులపై కఠిన చర్యలు

3

జై భీమ్ POWER OF PEOPLE

# తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

**పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత**
**తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు**
**ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు**
**రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ల, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# బండి భగీరథ్ పోక్సో కేసు.. మరో సెక్షన్ ను జత చేసిన పోలీసులు

**కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన భగీరథ్**
**ఫోన్ లోని డేటాను డిలీట్ చేసిన వైనం**
**సాక్ష్యాలను ధ్వంసం చేసిన సెక్షన్ జత చేసిన పోలీసులు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్


దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కీలక సాక్ష్యాలను మాయం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన నిందితుడు, పరారీలో ఉన్న సమయంలో పథకం ప్రకారం తన అత్యాధునిక ఐఫోన్‌లోని డేటాను, కీలక వీడియోలను డిలీట్ చేయడమే కాకుండా, సోషల్ మీడియా అకౌంట్లను కూడా మాయం చేశాడు. అరెస్ట్ అనంతరం పోలీసులు ఫోన్‌ను స్వాధీనం చేసుకోగా, అందులో సిమ్ కార్డ్ లేకపోవడం, ఫోన్ ఖాళీగా ఉండటంతో.. సాక్ష్యాలను ధ్వంసం చేసిన నేరం కింద పోలీసులు ఈ కేసులో అదనంగా బీఎన్ఎస్ సెక్షన్ 238ను (గతంలో ఐపీసీ 201) జోడించారు. చట్టం నుంచి తప్పించుకోవడానికి ఫోన్‌ను పలుమార్లు ఫార్మాట్ చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు, నిందితుడి కంటే వంద రెట్లు పవర్‌ఫుల్ టెక్నాలజీతో ఉచ్చు బిగించేందుకు సిద్ధమయ్యారు. ఐఫోన్ సెక్యూరిటీ ఫీచర్లు కఠినంగా ఉన్నప్పటికీ, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఫీూా) నిపుణుల వద్ద ఉన్న 'సెలెబ్రైట్' వంటి అంతర్జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ల ద్వారా డిలీట్ అయిన చాటింగ్, వీడియోలు, ఫొటోలను రికవరీ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఐఫోన్ అంతర్గత మెమొరీని పూర్తిగా ఫ్యాక్టరీ రీసెట్ చేసినా, ఐక్లౌడ్ బ్యాకప్ సర్వర్ల నుండి డేటాను సేకరించేందుకు, అవసరమైతే కోర్టు ద్వారా యాపిల్ సంస్థను సంప్రదించేందుకు సైతం సిద్ధమవుతున్నారు. వీటితో పాటు, నిందితుడు ఫోన్ స్విచ్ఛాఫ్ కావడానికి ముందు ఎక్కడ ఉన్నాడు, ఎవరితో మాట్లాడాడు, ఆశ్రయం కల్పించిన తెరవెనుక సూత్రధారులు ఎవరు అనే వివరాల కోసం సెల్ టవర్ మ్యాపింగ్, కాల్ డేటా రికార్డులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ సాంకేతిక ప్రక్రియల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, కేసును పటిష్టంగా కోర్టు ముందు నిలబెట్టేందుకు పోలీసులు 'ప్లాన్ బి'ని కూడా సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా బాధితురాలి ఫోన్‌ను మరో కీలక సాక్ష్యంగా మార్చనున్నారు. నిందితుడు బాధితురాలికి పంపిన బెదిరింపు సందేశాలు, ఫొటోలు, వీడియోలను 'రిసీవ్డ్ డేటా' రూపంలో సేకరించి, వాటిని ధ్రువీకరించి కోర్టు ముందు ఉంచనున్నారు. పోక్సో కేసులో సాక్ష్యాల తారుమారుకు ప్రయత్నించడం నేర తీవ్రతను మరింత పెంచుతుందని చట్టపరమైన నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు..

**66 మందిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు**
**ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా వారిని అరెస్టు చేసిన పోలీసులు**
**13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించిన సైబర్ క్రైమ్ పోలీసులు**
**1,194 ఘోస్ట్ సిమ్ కార్డుల గుర్తింపు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు అందిస్తున్న 66 మందిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించారు. ఘోస్ట్ సిమ్ కార్డులతో దేశవ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరాలు చేసినట్లు గుర్తించారు. పద్దెనిమిది బృందాలతో ఏడురోజుల పాటు ఈ ఆపరేషన్‌ను కొనసాగించగా, 1,194 ఘోస్ట్ సిమ్ కార్డులను గుర్తించి, వాటిలో 544 కార్డులను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. సైబర్ నేరగాళ్ళకు 20 మంది పీవోఎస్ ఏజెంట్లు సహకారం అందించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 10 మంది వోడాఫోన్ ఐడియా, ఏడుగురు ఎయిర్‌టెల్, ముగ్గురు జియో పీవోఎస్ ఏజెంట్లను అరెస్టు చేశారు. సిమ్ కోసం వచ్చిన వారికి తెలియకుండా మరో సిమ్ యాక్టివేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.




# తబాదాలపై తగువులాట

మొదటి పేజీ తరువాయి

అడ్డంగా పెట్టుకొని అక్రమమైన పనులను నిర్వహించడం కోసం వాళ్ల వాళ్లకు అనుగుణమైన ఉద్యోగులను ఆయా శాఖలలో నిరంతరం ఉద్యోగంలో కొనసాగిస్తూ భద్రపరచుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు.రాజకీయం అండ తోడైతే ఎంతటి అక్రమం చేసిన అడిగే నాధుడే లేడనే విధంగా ప్రభుత్వ కార్యాలయాల ఆగడాలు పెట్రేగిపోతుండడం ప్రభుత్వ పెద్దలు గుర్తించలేకపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.మరోవైపు రాష్ట్ర ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసే ఉద్యోగులే ప్రతి కార్యాలయంలో పేరుకు పోతున్నారని ఆయా కార్యాలయాల్లో తిష్ట వేసి కదలకుండా కూర్చుంటూ రాజకీయ అండదండలతో ప్రభుత్వ కార్యాలయాలను శాసిస్తున్నారని, ఎక్కువగా అక్రమాలు జరగడానికి అలాంటి ఉద్యోగులే కారణమంటూ పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోలకు అనుగుణంగా బదిలీలు జరగాల్సి ఉంటుండగా నాయకుల సిఫారసులతో కొన్ని అధికారుల రహస్య పైరవీలతో మరికొన్ని అక్రమార్కుల బెదిరింపులతో ఇంకొన్ని అసాంఘిక శక్తుల భయపెట్టుడు లాంటి వాటితో మరికొన్ని బదిలీలు ఎక్కడికక్కడే నిలుపుదల చేయబడుతూ విచ్చలవిడి అక్రమాలకు భావిస్తున్నట్లుగా బదిలీల ప్రక్రియ మొదలైనట్లు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారని అన్నారు.ఆనారోగ్యాల దృష్ట్యా,ఒంటరి మహిళల దృష్ట్యా,వికలాంగుల దృష్ట్యా,పదవి విరమణ పొందే ఉద్యోగుల దృష్ట్యా ఇలా ప్రస్తావిస్తూ పోతే అత్యవసరాలను బట్టి ఉద్యోగుల అనారోగ్య పరిస్థితులను బట్టి మానసిక స్థితులను బట్టి కొంత శాతం ఉద్యోగులకు బదిలీల ప్రక్రియలలో వెసులుబాటు కల్పియ్యడానికి ఆస్కారం ఉంటుండగా అలాంటి వాటికి భిన్నంగా దరిదాపుగా సగానికి పైన ఉద్యోగులు బదిలీలను నిలుపుదల చేసుకొని తీవ్రమైన అక్రమాలను కొనసాగిస్తున్నారని ప్రస్తావించారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి రాష్ట్ర పరిధిలో ఉన్నత స్థాయిలో అధికారులు ఉంటుండగా వాళ్లకు చేరవేయబడుతున్న బదిలీల ఫైలు రహస్యంగా, అక్రమమైన పైరవీలతో సిద్ధపాటు చేయబడిన సంగతిని పసిగట్టలేకపోతున్నారని అలాంటి జాబితాను చూసి చూడనట్లుగా సిఫారసు చేస్తూ సంవత్సరాల తరబడి కార్యాలయాల్లో పాతుకుపోయిన ఉద్యోగులను అలాగే కొనసాగిస్తూ ప్రభుత్వ కార్యాలయాల విలువలను దిగజారుస్తున్నారని అన్నారు.డిప్యుటేషన్పై కొనసాగుతున్న ఉద్యోగుల పరిస్థితైతే చెప్పడానికి వీలులేదని కేవలం అసాంఘిక శక్తుల ఆగడాలను పెంచి పోషించడం కోసం మాత్రమే ప్రభుత్వ కార్యాలయాల్లో మకాం వేస్తున్నట్లుగా ప్రతి కార్యాలయంలో జరుగుతున్న ఆగడాలను ప్రజలు సంవత్సరాల తరబడి వేలెత్తి చూపిస్తున్నారని అలాంటి సందర్భాలను పసిగట్టకుండా రాష్ట్ర ఉన్నతాధికారులు ఆయా కార్యాలయాల ద్వారా బదిలీల కోసం సిద్ధపాటు చేయబడ్డ ఆధారాలను చూసి చూడనట్లుగా ముట్టి ముట్టనట్లుగా వ్యవహరిస్తూ అసలు ఉద్యోగులకు బదులు సాధారణ ఉద్యోగులను చాలా తిప్పలు పెడుతున్నారని గుర్తు చేశారు.

**దేవాదాయ శాఖలో దాపురిస్తున్న దరిద్రం.**


రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు లెక్కకు మించిన వని గుర్తు చేస్తూ సాధారణ ఆలయాలు మొదలుకొని పేరు మోసిన ఆలయాల వరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇస్తుండగా ప్రతి ఆలయంలో 10 సంవత్సరాల పైబడి పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లు ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయాలను శాసించే స్థాయికి ఎగబాకుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను దుర్వినియోగ పరుస్తూ అధిక సొమ్మును సంపాదించుకోవాలనే దురుద్దేశంతో ప్రతి దేవాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లు లక్షల రూపాయల్లో డబ్బులు కుమ్మరిస్తూ వాళ్ల వాళ్ల చెందిన బదిలీలను నిలుపుదల చేసుకుంటున్నారని ఎండోమెంట్ ఉన్నతాధికారులకు,ప్రభుత్వానికి గుర్తు చేశారు.అందులో భాగంగానే ఈవోల బదిలీలలో కూడా రహస్య ఒప్పందాలు కుదుర్చబడుతున్నాయని భక్తుల నుండి ప్రజల నుండి వస్తున్న పలు రకాల అనుమానాలను వ్యక్తం చేశారు.తక్షణమే రాష్ట్ర ఎండోమెంట్ అధికారులు ఎండోమెంట్ శాఖలలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీలు చేసి దేవాదాయశాఖకు తగిన మేలు చేయాలని సూచించారు.

**పోలీసు శాఖలో పొగరాజేస్తున్నారు.**

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని దానిని కొన్ని విభాగాల ఉద్యోగులు వాళ్లకు అనుగుణంగా మార్చుకుంటూ ప్రధాన కార్యాలయాల్లో, ప్రతి స్టేషన్ లో రైటర్లుగా పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది స్టేషన్లో వారిగా పోలీస్ అధికారులను శాసిస్తున్నారని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు.ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది చోట మోటా రాజకీయ నాయకులకు అండగా నిలుస్తున్నారని దానివల్ల పోలీస్ శాఖకు తీవ్రమైన అపనిందలు వస్తున్నట్లుగా తెలియజేశారు.కొన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కొంతమంది రైటర్స్ అయితే 10 సంవత్సరాలకు పైబడి పని చేస్తున్నారని అలాంటి రైటర్స్ రాజకీయ నాయకుల ప్రోత్బలాన్ని రాజకీయ నాయకుల అండదండలను ఆసరాగా పెట్టుకొని సాదారణ ప్రజలను సంబంధం లేని కేసులలో ఇరికిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అలాంటి వాళ్లపై రాష్ట్ర పోలీస్ బాస్ తక్షణమే దృష్టి పెట్టాలని కోరారు.

**విద్యాశాఖలో విపరీతమైన దందా.**

స్వయంగా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖను రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తుండగా విద్యాశాఖలో విపరీతమైన అక్రమాలు నడుస్తున్నాయని సోషల్ మీడియా మాధ్యమాల్లో పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలలో ఆధారాలతో కూడిన వివరాలు



వెల్లడించబడుతున్నప్పటికిని ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు అలాంటి ఉద్యోగులపై చర్యలు తీసుకోకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకుల అక్రమాలకు హద్దులు లేకుండా పోతున్నాయని ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు.అవినీతిపరులు అక్రమార్కులంతా గుంపులు గుంపులుగా గ్రూపు సమూహాలుగా ఏర్పడి విశ్వవిద్యాలయాల నిధులను దోచుకు తింటున్నారని మండిపడ్డారు.క్రమం తప్పకుండా అవినీతికి పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతూ మహిళలతో రహస్య సంబంధాలు పెట్టుకుంటున్న అధికార వ్యక్తులందరూ ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని అలాంటి వ్యక్తుల జాబితాలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని గుర్తు చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆచార్యులు అధ్యాపకుల సంఖ్య దినదినానికి పెరిగిపోతుందని విద్యార్థులకు చదువు చెప్పడమేమో గాని అధికారం అనే పదవుల కోసం పాకులాడుతూ వెంపర్లాడుతూ విశ్వవిద్యాలయాలను పూర్తిస్థాయిలో ధ్వంసం చేసే వరకు నిద్రపోకుండా విశ్వవిద్యాలయ నిధులను దోచుకోవడం కోసం అవినీతి అక్రమార్కులు అసాంఘిక శక్తుల రూపంలో పైచేయిని సాధిస్తున్నారని గుర్తు చేశారు.ఉన్నత విద్యా విషయానికి వచ్చినప్పుడు ప్రతి విశ్వవిద్యాలయంలో మహిళల కేసుల విషయాలలో జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తులు ఆచార్యులుగా కొనసాగుతూ ఉండడం విశ్వవిద్యాలయ నియమాలను భ్రష్టు పట్టిస్తున్నట్లుగా ఉందని అలాంటి వాళ్ళు విశ్వవిద్యాలయాల్లో ఉండడానికి వీల్లేదు అంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు.ప్రతి విశ్వవిద్యాలయంలో అధికారం అడ్డం పెట్టుకొని అసాంఘిక కార్యక్రమాలను అక్రమ కార్యక్రమాలను అవినీతి కార్యక్రమాలను అధికార పదవుల దుర్వినియోగ కార్యక్రమాలకు పాల్పడుతున్న ప్రతి అధికారిని తక్షణం శిక్షించే విద్యాశాఖ పరమైన చట్టాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రూపొందించాలని కోరారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా బదిలీలు నిర్వహించి ప్రభుత్వ కార్యాలయాలను కాపాడుకోవాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకత నియమాలు పెంపొందించబడే విధంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని తెలిపారు.

**భూకొలతల శాఖను భ్రష్టు పట్టిస్తున్నారు త్వరలో..**

# కటాక్షాపూర్ త్రికూట దేవాలయాల్లో ఘనంగా హెరిటేజ్ వాక్






**హన్మకొండ జిల్లా/ఆత్మకూరు, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని చారిత్రక కటాక్షాపూర్ త్రికూట దేవాలయం వద్ద తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బుధవారం "హెరిటేజ్ వాక్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని రేవూరి ప్రకాష్ రెడ్డి పర్యాటక జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం త్రికూటాలయం పరిసరాల్లో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దేవాలయ చారిత్రక విశిష్టతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చారిత్రక నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని అన్నారు. అలాంటి వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద ఆర్చ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక వారసత్వాన్ని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా యువతకు చరిత్రపై అవగాహన పెంపొందుతుందని అన్నారు. కటాక్షాపూర్ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ కాకతీయుల నిర్మాణ శైలి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న చారిత్రక సంపదను ప్రజలకు పరిచయం చేయడం అవసరమని అన్నారు. త్రికూట దేవాలయ పరిరక్షణకు సంబంధిత శాఖలతో కలిసి చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. త్రికూటాలయంలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు సమీప చెరువులో బోటింగ్ వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కుడా పీఓ అజిత్ రెడ్డి, టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్యకిరణ్, పర్యాటక ప్రేమికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ శాఖకు సీఎం రేవంత్ కీలక సూచనలు





పోలీస్ అధికారుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ..
ప్రభుత్వ ఆలోచన పంచుకోవాలన్నదే సమావేశ ఉద్దేశం..
పోలీస్ శాఖ లో రెస్పాన్సిబిలిటీ పెరగాలి
వ్యవస్థలో అందరూ భాగస్వాములు..దాటి వెళ్తామంటే ఒప్పుకోం
అలాంటి అధికారులను ప్రభుత్వం ఒప్పుకోదు..
ఎవరైనా హెడ్ క్వాటర్స్ వదలాలంటే తప్పని సరిగా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సిందే..
క్రైమ్ రివ్యూ మీటింగ్స్ తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలి..
జిల్లా ఎస్పీ లు నిరంతరం జిల్లాలో పర్యటించాలి ..
ఐజీ స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి..
రౌడీ షీటర్ల పైన నిరంతరం పర్యవేక్షణ ఉండాలి..
సామాన్యులను వేధిస్తున్న పోలీసులపై తప్పకుండా చర్యలు ఉంటాయి.
క్రైమ్ అప్డేడ్ అవుతుంది..దానికి అనుగుణంగా పోలీసింగ్ కూడా అప్డేడ్ కావాలి
గంజాయి రవాణాను అరికట్టాలి..ప్రత్యేక నిఘా పెట్టాలి
పోలీస్ డిపార్ట్మెంట్ లో అన్ని వాహనాలు ఈవీ కి మారాలి..
శాంతి భద్రతల విషయం లో నిర్లక్ష్యంగా ఉంటే సహించను..
కాలం చెల్లిన ఆయుధాలను తొలగించాలి..
పెట్రోలింగ్ ను బలోపేతం చేయాలి
విలేజ్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలి
రౌడీ షీట్,హిస్టరీ షీట్ ల పైన రివ్యూ చేయాలి..
ఎఫ్ ఎస్ ఎల్ విభాగాన్ని బలోపేతం చేసుకోవాలి..
వచ్చే 10 ఏళ్ల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి..
కొత్త సవాళ్లకు అనుగుణంగా డిపార్ట్మెంట్ సిద్ధం కావాలి..
పోలీసుల సంక్షేమం పైన దృష్టి పెట్టాలి
డ్రోన్ పోలీసింగ్ పెంచాలి..
పోలీసింగ్ లో సాంకేతికత ను వినియోగించుకోవాలి..
సీసీ కెమెరాల ను పెంచుకోవాలి..
కమాండ్ కంట్రోల్ సెంటర్ ని సమర్థ వంతంగా వినియోగించుకోవాలి..
నేరాల స్వరూపం మారుతుంది..దానికి అనుగుణంగా పోలీసింగ్ మారాలి
పోలీస్ డిపార్ట్మెంట్ లో అవినీతిని సహించను..
మెరిట్ ప్రకారం పోస్టింగ్స్ ఇవ్వాలి..
పోలీస్ అధికారుల మధ్య సమన్వయం పెరగాలి..
డిపార్ట్మెంట్ బలోపేతం కోసం అన్ని విధాలుగా సహకరిస్తా..
ఐపీఎస్ ఆఫీసర్ల సంఖ్యను పెంచుకోవడానికి కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం..
అన్ని పోలీస్ స్టేషన్లలో పిర్యాదుల కోసం క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలి..
రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ ను ఒక యూనిట్ చేయాలి
ఆహార కల్తీపైన ఉక్కుపాదం మోపాలి..
ఆహార కల్తీపైన ప్రత్యేక చట్టం తీసుకురావాలి ..
ఆహార కల్తీ వల్ల క్యాన్సర్ కేసు లు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి..
వీఐపీ లు,సెలబ్రిటీల కార్యక్రమాల అనుమతుల పైన జాగ్రతలు తీసుకోవాలి..

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు సంబంధించిన విధివిధానాల పట్ల ప్రధాన అంశాలతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమీక్షతో రాష్ట్ర పోలీస్ శాఖకు దిశా నిర్దేశం చేశారు.గురువారం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర డిజిపి సీవీ ఆనంద్ ఐపీఎస్ ప్రత్యేకమైన అంశాలను రూపొందించి రాష్ట్ర హోం శాఖ మంత్రి,సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించారు.రాష్ట్ర పోలీస్ శాఖలో పోస్టింగుల విధివిధానాల పట్ల ప్రత్యేకమైన అంశాన్ని రూపొందించబోతున్నట్లు స్వయంగా సీఎం వెల్లడించడం రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం చేకూర్చబడే విధంగా ఉంది.పోలీస్ శాఖలో పోలీస్ అధికారుల మెరిట్ విలువల ఆధారంగా పోస్టింగులు ఇవ్వాలని రాజకీయ నాయకుల సిఫారసులు పక్కన పెట్టాలంటూ పోలీస్ ఉన్నత వర్గాలకు సూచించడం రాష్ట్ర పోలీస్ శాఖలో పెను సంచలనమైన నిర్ణయంగా భావించాల్సి ఉంది.సామాన్య ప్రజలు పోలీసుల వేధింపులు తట్టుకోలేకపోతున్నారనే నిందను పూర్తిగా నిర్మూలించాలని సామాన్య ప్రజలకు సాధ్యమైనంత మేరకు నిజాయితీతో కూడిన సేవలందించడానికి పోలీస్ శాఖను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని దానికోసం పోలీసు ఉన్నతాధికారుల సంఖ్యలు పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని సీఎం వెల్లడించడం గర్వ కారణం.సమావేశంలోని ప్రధాన అంశాలను రాష్ట్ర పోలీసు వర్గం పోలీస్ ఉన్నత అధికారి డిజిపి సివి ఆనంద్ ఆధ్వర్యంలో కొనసాగించాలని పోలీస్ శాఖకు అన్ని విధాలుగా అండదండగా ఉంటానంటూ సహకరిస్తానంటూ తెలుపుతూనే పోలీసులపై సామాన్య ప్రజలకు సైతం బలమైన నమ్మకం కలిగే విధంగా సామాన్య ప్రజలు పెట్టుకుంటున్న ప్రతీ వినతి పత్రాలకు క్యూఆర్ కోడ్ను ప్రవేశపెట్టే కొత్త చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.మొత్తం మీదుగా తెలంగాణ రాష్ట్ర డిజిపిగా సివి ఆనంద్ ఐపీఎస్ బాధ్యతలు చేపట్టిన మొదట్లోనే ఇంతటి విశ్లేషణాత్మక సమావేశం విప్లవాత్మకమైన ప్రజాసేవతో కూడిన నిర్ణయాలు వెలవడం రాష్ట్ర పోలీసు వర్గాల్లో ఎన్నడూ లేని కొత్త రకమైన బలాన్ని చేకూర్చినట్లుగా ఉంది.రాష్ట్ర ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా క్యూఆర్ చట్టంతో నిజాయితీ సేవలు అందించబడబోతున్నాయని బలంగా విశ్వసిస్తూ ఆశించనైనది.

# రూపాయి విలువ పడిపోకుండా ఆర్బీఐ కీలక నిర్ణయం

బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యత పెంచడానికి
రూపాయి-డాలర్ బై, సెల్ స్వాప్ విధానం
5 బిలియన్ డాలర్ల బై, సెల్ చేపట్టాలని నిర్ణయం
మే 26వ తేదీ నుంచి వేలం ప్రక్రియ



**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

బ్యాంకులు ఆర్బీఐకి డాలర్లను విక్రయించి, రూపాయలను పొందడమే బై, సెల్ విధానం భారత కరెన్సీ రూపాయి రోజురోజుకూ క్షీణిస్తోంది. రూపాయితో డాలర్ మారకం విలువ 96ను దాటి పడిపోయింది. దీంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రంగంలోకి దిగింది. ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నగదు లభ్యతను పెంచడానికి 5 బిలియన్ డాలర్ల విలువైన డాలరు - రూపాయి బై, సెల్ స్వాప్ వేలాన్ని చేపట్టనుంది. మే 26వ తేదీన వేలం ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పతనమవుతోంది. దీంతో బై, సెల్ స్వాప్ వేలం నిర్ణయం తీసుకుంది. పరిస్థితులకు అనుగుణంగా మూడేళ్ల కాలపరిమితితో రూపాయి - డాలర్ బై, సెల్ స్వాప్ వేలాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆర్బీఐ తెలిపింది. మార్కెట్లో నగదు లభ్యతను పెంచడానికి ఆర్బీఐ బై, సెల్ స్వాప్ విధానాన్ని అనుసరిస్తుంటుంది. వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉన్న డాలర్లను ఆర్బీఐకి విక్రయించి, దానికి సమానమైన రూపాయలను పొందడమే ఈ విధానం. మూడేళ్ల గడువు ముగిసిన తర్వాత అంతే మొత్తంలో డాలర్లను ముందే నిర్ణయించిన ప్రీమియం ధరతో తిరిగి కొనుగోలు చేయడానికి బ్యాంకులు ఒప్పందం చేసుకుంటాయి. ఈ విధానం ద్వారా బ్యాంకులకు నిధుల లభ్యత పెరుగుతుంది. మరోవైపు ఆర్బీఐ వద్ద విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. అప్పుడు రూపాయి పతనం ఆగిపోతుంది.

# కేయూలో అసలైన అసాంఘిక శక్తులెవరు

కేయూలో పెరిగిపోతున్న ఆసాంఘిక శక్తుల ఆగడాలు
సంవత్సరాల కాలంగా గర్ల్స్ హాస్టల్ సీసీ కెమెరాలు వాడుతున్న ఏడెళ్ళ మాజీ డైరెక్టర్.
మహిళ ఆచార్య, అధ్యాపకులను ఘోరంగా అవమానపరిచిన ఇస్తారి.
ఎస్సీ ఎస్టీ మహిళా అధ్యాపక ఆచార్యులను తీవ్రంగా కించపరచాడు.
అకుట్ గ్రూపులో మెసేజ్ పెట్టిన ఇస్తారని వెనకేసుకొస్తున్న అకుట్ ప్రెసిడెంట్ వెంకట్రామ్ రెడ్డి.
మెసేజ్ పెట్టినప్పుడు గ్రూపులో రిజిస్ట్రార్ ఉన్నాడంటూ తప్పించుకుంటున్నాడు.
అసాంఘిక శక్తులంటూ మహిళలపై తన అక్కాసు వెళ్లగకుతున్న ఇస్తారి.
కేయూ భూముల కబ్జాలను స్థానిక ఎమ్మెల్యే నాయినికి రుద్దుతున్న ఇస్తారి.
ఇస్తారి అవినీతి అక్రమాలు అసాంఘిక కార్యకలాపాలపై వెంకట్రామ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలి.
ఓఎస్డి పదవిని అడ్డం పెట్టుకొని అరాచకాలకు పాల్పడుతున్నాడు.
విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కఠినంగా శిక్షించాలి.

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

అకుట్ ప్రెసిడెంట్ వెంకట్రామ్ రెడ్డి అండ ఉంటే మహిళల నైనా ఆచార్యుల నైనా ఎంతటి వాళ్లనైనా ఎలాంటి తీవ్ర పదజాలంతో తిట్టిన దూషించిన అకుట్ గ్రూపులో అసాంఘిక శక్తులు అంటూ మెసేజ్ లు పెట్టిన కనీసం అడిగే నాథుడు లేకపోవడం విశ్వవిద్యాలయంలో ఇస్తారి అనే వ్యక్తి అసాంఘిక శక్తిగా ఎదిగి తన ఆగడాలను అరాచకాలను విద్యా ఉద్యోగ చట్టాలకు వ్యతిరేక విధానాలను ఎంతటి దౌర్జన్యంగా కొనసాగిస్తున్నాడో కాకతీయ విశ్వవిద్యాలయ యూనివర్సిటీ టీచర్స్ గ్రూపులో ఇస్తారి పోస్ట్ చేసిన మెసేజ్ కాకతీయ విశ్వవిద్యాలయాన్ని తీవ్రమైన అవమానానికి మనస్థాపానికి ఆవేదనకు గురిచేసిందని మహిళా టీచర్స్ మనోవేదన చెందుతున్నారు.ఇస్తారి అనే వ్యక్తి ఉద్యోగి అనే సంగతి మరిచిపోయి అనధికార హోదాలో కాకతీయ విశ్వవిద్యాలయంలో అధికారిగా కొనసాగుతున్న విషయం మరిచిపోయి చిల్లర పనులు చేసే వ్యక్తుల కన్నా అద్వానంగా దిగజారి కాకతీయ విశ్వవిద్యాలయ అకుట్ గ్రూపులో మెసేజ్ పెట్టడం దానిని అకుట్ కార్యవర్గ సభ్యులతో పాటు అకుటు ప్రెసిడెంట్ సమర్థిస్తూ ఇస్తారిని మెచ్చుకోవడమే కాకుండా వెనకేసుకు రావడం మరో అరాచకానికి దారితీస్తుంది.అకుట్ గ్రూపులో ఎస్సీ ఎస్టీ మహిళా ఆచార్యులు అధ్యాపకులు ఉన్నారన్న సంగతి మర్చిపోయిన ఇస్తారి ఏకంగా వాళ్లను అసాంఘిక శక్తులంటూ సంబోధించడం తీవ్రమైన నేరంగా పరిగణించాల్సి ఉంది.ఇస్తారి హాస్టల్స్ లో పాల్పడిన అవినీతి ఆధారంగా అవినీతిపరుడని కమిటీ వేసి నివేదిక తెప్పించిన అప్పటి రిజిస్ట్రార్ వెంకట్రారామ్ రెడ్డి,ఇస్తారి చేసిన అవినీతి అక్రమాల నుండి అసాంఘిక కార్యకలాపాల నుండి కాపాడడం కోసం అనేక రకాలుగా సహకరిస్తూ తన నిజాయితీని చాటుకుంటున్నాడు.ఏడు సంవత్సరాలుగా గర్ల్స్ హాస్టల్స్ సీసీ కెమెరాలు వాడుతున్న అసాంఘిక శక్తి ఎవడో కొత్తగా అనధికార బాధ్యతలు చేపట్టిన ఓఎస్డి వెంకట్రామ్ రెడ్డికి తెలిసినప్పటికిని తనకు ఏ విధమైనటువంటి సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తుండడం ఇస్తారి అనే అసాంఘిక శక్తికి మరింత బలం చేకూర్చే విధంగా పూర్తి స్థాయిలో సహకరిస్తున్న విధంగా ఉంది.ఇట్టి వ్యవహారంతో అసాంఘిక శక్తి రూపంలోని ఇస్తారిని పెంచి పోషిస్తున్నది అకుట్ కార్యవర్గ సభ్యులే నంటూ తేట తెల్లగా స్పష్టమైపోతుంది.అకుట్ గ్రూపులో ఉన్న వాళ్లలో అధికారిక పదవుల్లో కొనసాగుతున్నది మహిళలు దళితులే ఎక్కువమంది యూనివర్సిటీలో కలరు.వీరందరినీ అసాంఘిక శక్తులుఅంటూ సంబోధిస్తూ,పనికిరాని రాతలు రాయిస్తున్నారని ప్రొఫెసర్లు అందరినీ కించపరిచిన ఇస్తారని అకుట్ ప్రెసిడెంట్ ప్రస్తుత వైశాన్సులర్ ఓఎస్డీ ఐనా వెంకట్రామ్ రెడ్డి,అట్టి గ్రూపులో ముఖ్యమైన అడ్మిన్ గా ఉండి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం ఇస్తారి తోటి లోపాయికారి ఒప్పందాలు పెట్టుకొని అకుట్ కార్యవర్గం ఒకవైపు పదవులకు దిగబడుతూ అవినీతికి మూలపురుషులుగా వర్ధిల్లుతూ,మహిళ ప్రొఫెసర్ల అందరి, ఆచార్యుల అందరి మనోభావాలను గాలికి వదిలేసి ఇస్తారి అనే వ్యక్తి అందరినీ కించపరుస్తుండగా అకుట్ కార్యవర్గ సభ్యులు చోద్యం చూస్తుండడం ఇదేమిటని అడిగిన ఆచార్యులను, జర్నలిస్టులను,అకుట్ ప్రెసిడెంట్,వెంకట్రామ్ రెడ్డి కల్లిబొల్లి కబుర్లతో ఇస్తారి మీద చర్యలు తీసుకోకుండా అట్టి గ్రూపులో రిజిస్ట్రార్ ఆచార్య రామ్ చంద్రం కూడా ఉన్నాడని చెప్పేసి దాటేవేయడం సిగ్గుచేటు.అకుట్ సభ్యుల సమస్యలను తీర్చడానికి ఎన్నికైన అకుట్ కార్యవర్గం ఇస్తారి లాంటి అసాంఘిక శక్తిని పెంచి పోషిస్తుండడం వాళ్ల అరాచకాలను కొనసాగించడం కోసమేనని భావించాల్సి ఉంది. అకుట్ అనేది యూనివర్సిటీని పరిరక్షించడానికి పనిచేయాలి గాని ఒకవైపు అకుట్ కార్యవర్గ సభ్యులే అవినీతికి పాల్పడుతూ అవినీతిపరులతో లంపెయిన్ గ్యాంగులుగా ఏర్పడి అవినీతిపరులను అక్రమార్కులను పరిరక్షించడానికి పనిచేస్తుండడం హేళనీయం. అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్నతమైన పదవులలో కొనసాగుతున్న వైస్ చాన్స్ లర్,రిజిస్ట్రార్,ప్రిన్సిపాల్,ఎస్డిఎల్ సిఇ డైరెక్టర్,ఇతర ప్రధాన శాఖల అధికారులను అసాంఘిక శక్తులంటూ సంబోధించిన ఇస్తారిపై అతడు పెట్టిన




మెసేజ్ పై కేయూ అధికారులు సుమోటో కేసుగా స్వీకరిస్తూ అకుట్ ప్రెసిడెంట్ పై, ఇస్తారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘం,జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.పనికిమాలిన రాతలంటూ జర్నలిస్టులను సంబోధించి మాట్లాడిన ఇస్తారిపై కేయూ వీసీ రిజిస్ట్రార్లు తక్షణమే స్పందించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

**కొసమెరుపు..**

అకుట్ కార్యవర్గ సభ్యుల అండతో ఇస్తారి కేయూ భూముల కబ్జాలు అంటూ హన్మకొండ జిల్లా కలెక్టర్ భూ సర్వే నివేదికలకు వ్యతిరేకంగా,కాకతీయ విశ్వవిద్యాలయ వీసి రిజిస్ట్రార్,డెవలప్మెంట్ అధికారి,ఆధారాలతో కూడిన విషయాలను,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీకి,తెలంగాణ రాష్ట్ర డిజిపికి,తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ,తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్ హోమ్ శాఖ,జిల్లా కలెక్టర్ కు,వరంగల్ పోలీస్ కమిషనర్ కు, మున్సిపల్ కమిషనర్ కు,కేయూ ఎస్టేట్ఓ కు లిఖితపూర్వకంగా సమర్పించిన లేఖలకు పూర్తి విరుద్ధంగా పూర్తి వ్యతిరేకంగా, పేపర్ రాతలు,రాయిస్తూ,యూట్యూబ్ చానల్స్ లో వేయిస్తూ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కేయూ భూముల కబ్జాలకు పాల్పడినాడని తెలంగాణ యూనివర్సిటీల పరిరక్షణ గ్రూప్ అనేది ఒక వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసుకుని అందులో పోస్ట్ చేస్తూ ఎమ్మెల్యే పరువును ఎమ్మెల్యే ప్రతిష్టను ఎమ్మెల్యే నిజాయితీని శంకిస్తూ భూకబ్జాదారుడు అంటూ అసత్య ప్రచారాలు కొనసాగిస్తున్న ఇస్తారిని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రేవంత్ రెడ్డి కఠినంగా శిక్షించాలని విశ్వవిద్యాలయ సమాజం విజ్ఞప్తి చేస్తుంది.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనపై ఆరోపణలు చేసిన విషయాలను పరిగణలోకి తీసుకొని ఇస్తారి,అవినీతి అక్రమాలపై అసాంఘిక కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు విద్యాశాఖ మంత్రి కి విజిలెన్స్ అధికారులకు లేఖల ద్వారా రాస్తూ కఠినంగా శిక్షించాలని కోరనైనది.

**కేయూలో కీచకుని దందే కీలకం త్వరలో...**

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రైల్వే కార్మికుల సేవలకు గుర్తింపుగా డా.చిలుకు స్వామికి శ్రమశక్తి అవార్డు











**ఆలేరు / జై భీమ్ న్యూస్ :**

ఆలేరు మండలం కొల్లూరు గ్రామ శివారులోని కేసీఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన అభినందన సభలో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్‌లో కార్మికుల కోసం విశేష సేవలు అందించిన డా. చిలుకు స్వామి నిరోషాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన “శ్రమశక్తి అవార్డు”పై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత , టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తులకు మాత్రమే ఇలాంటి గౌరవాలు దక్కుతాయని పేర్కొన్నారు. దాదాపు 3600కు పైగా దరఖాస్తుల మధ్య డా. చిలుకు స్వామి ఎంపిక కావడం ఆయన సేవలకు నిదర్శనమని కొనియాడారు. మండలంలోని షారాజీపేట గ్రామంలో చిలుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని, రాబోయే రోజుల్లో డా. చిలుకు స్వామి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. శ్రమశక్తి అవార్డు గ్రహీత డా. చిలుకు స్వామి నిరోషా మాట్లాడుతూ, ఈ అవార్డు తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, ప్రతి కార్మికుడి చెమటకు, కష్టానికి లభించిన గౌరవమని అన్నారు. అవార్డు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి జి. వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచిన సౌత్ సెంట్రల్ రైల్వే సహోద్యోగులు, కార్మిక సోదరులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. “కార్మికుడు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. రైల్వే ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం మరింత బాధ్యతాయుతంగా పని చేస్తాను” అని తెలిపారు. శ్రమశక్తి అవార్డును దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులకు అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం డా. చిలుకు స్వామి నిరోషా దంపతులను శాలువాలు, పూలమాలలతో రైల్వే ఉద్యోగులు, సిబ్బంది, షారాజీపేట గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. చిలుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కళాకారులు నృత్యాలు, గానాలతో సభను అలరించారు. ఈ కార్యక్రమానికి బండ మహేందర్ అధ్యక్షత వహించగా, సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సెక్రటరీ పి. రవీందర్, తెలంగాణ జాబ్ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, నాయకులు రాజేందర్, ఏలేందర్ కుమారస్వామి, తిరుపతిరావు, మొగలగాని మల్లేశం, జూకంటి అనిల్, పాకాల మౌనిక హరీష్, గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం, శిరమైన వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**వరంగల్, 20 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**


స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించిన మంత్రి కొండా సురేఖ, కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి



**వరంగల్, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీ భద్రకాళీ దేవస్థానంను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ బుధవారం ఉదయం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తల మండలి సభ్యులు, ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకుని అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శంకర విజయేంద్ర సరస్వతీ ఆలయాన్ని సందర్శించారు. స్వామివారికి ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారు ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



## ఉద్యమ గర్జన నుంచి శ్రమశక్తి అవార్డు వరకు

తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన చిలుకు స్వామి

**హైద్రాబాద్, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ యోధుడు, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ విద్యార్థి నాయకుడు చిలుకు స్వామికు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసిన “శ్రమశక్తి అవార్డు” సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు మండలం శరజీపేట గ్రామానికి చెందిన చిలుకు స్వామి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి శక్తిని ఏకం చేస్తూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం రైల్వే రంగంలో సేవలందిస్తూ సమాజ సేవలోనూ చురుకుగా కొనసాగుతున్నారు. కష్టజీవుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వ్యక్తిగా చిలుకు స్వామికి ప్రత్యేక గుర్తింపు ఉందని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ చేతుల మీదుగా చిలుకు స్వామిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ సమాజం కోసం సేవలు అందిస్తున్న ఆయనకు “శ్రమశక్తి అవార్డు” రావడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు పాల్గొని చిలుకు స్వామి సేవలను ప్రశంసించారు. సమాజం కోసం అంకితభావంతో పనిచేసే వ్యక్తులకు ప్రభుత్వం ఇలాంటి గౌరవాలు అందించడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు.




## హసనపర్తి డీసీసీ బ్యాంక్‌లో లాకర్ సౌకర్యం ప్రారంభం

**హసనపర్తి, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

డీసీసీ బ్యాంక్ హసనపర్తి శాఖ వినియోగదారుల కోసం తక్కువ అద్దెతో లాకర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. బ్యాంక్‌లో చిన్న, మీడియం, లార్జ్ సైజుల్లో పరిమిత సంఖ్యలో లాకర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. బ్యాంక్ వివరాల ప్రకారం చిన్న సైజు లాకర్ వార్షిక అద్దె రూ. 1,180 కాగా, మీడియం సైజు లాకర్ రూ. 2,950, లార్జ్ సైజు లాకర్ రూ. 4,130గా నిర్ణయించారు. ప్రస్తుతం చిన్న లాకర్లు 40, మీడియం లాకర్లు 4, లార్జ్ లాకర్లు 2 మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఆధారంగా లాకర్లు కేటాయించనున్నట్లు బ్యాంక్ అధికారులు వెల్లడించారు. లాకర్ సౌకర్యానికి 24 గంటల భద్రత, సీసీ కెమెరా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బంగారం, ముఖ్య పత్రాలు వంటి విలువైన వస్తువులను భద్రపరచుకునేందుకు ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. లాకర్ సౌకర్యంపై మరిన్ని వివరాల కోసం 83747-65995 నంబర్‌ను సంప్రదించాలని బ్యాంక్ అధికారులు సూచించారు.



# వరంగల్ ప్రభుత్వ నేత్ర వైద్య ఆసుపత్రికి మహర్దశ

# 100 పడకలకు విస్తరణ





**- రూ.1.73 కోట్లతో అత్యాధునిక పరికరాలకు ఆమోదం**

**కార్పొరేట్ స్థాయి వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కొండ సురేఖ**

**వరంగల్, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య ఆసుపత్రి (ఆర్ఈహెచ్) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజ్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ (హెచ్.డి.ఎస్) సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వరంగల్ రీజనల్ ఐ హాస్పిటల్‌ను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రోగులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆసుపత్రిని అన్ని విధాలా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సిబ్బంది కొరత లేకుండా అవసరమైన వైద్య పరికరాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల ప్రజలకు ఈ ఆసుపత్రి కంటి వైద్య సేవలలో కేరాఫ్ అడ్రస్‌గా మారాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ద్వారా నియమితులైన సిబ్బంది విధి నిర్వహణలో ఆటంకాలు కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించిన మంత్రి, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడంలో వైద్య అధికారులు ముందుండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం వల్ల సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతున్నాయని, ఆసుపత్రిలో ఎవరూ అదనపు డబ్బులు వసూలు చేయరాదని బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సికేం ఆసుపత్రి అభివృద్ధిపై కూడా మంత్రి స్పందిస్తూ, నవమాసాలు మోసిన తల్లికి బిడ్డ దక్కకపోతే ఆ బాధ వర్ణనాతీతమని పేర్కొన్నారు. ప్రతి గర్భిణిని పుట్టింటి నుంచి సాగనంపినట్లు ప్రేమతో చూసుకోవాలని, ప్రసవానంతరం 108 వాహనం ద్వారా సురక్షితంగా ఇంటికి చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. డిశ్చార్జ్ అవుతున్న తల్లులు, శిశువుల వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేసి ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచాలని సూచించారు. నార్మల్ డెలివరీలను ప్రోత్సహించేందుకు యోగా మాస్టర్ల ద్వారా యోగాసనాలు నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 75 పడకల సామర్థ్యాన్ని 100 పడకలకు పెంచాలని నిర్ణయించారు. మూడో దశ విస్తరణలో భాగంగా కార్నియా, గ్లాకోమా, రెటినా, స్క్వింట్ విభాగాల యూనిట్లను 4 నుంచి 6కు పెంచనున్నారు. ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ ద్వారా రూ.1.73 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. భద్రత, పారిశుధ్యం, పేషెంట్ కేర్ సిబ్బందిని 32 నుంచి 62 మందికి పెంచాలని నిర్ణయించారు. ఖాళీగా ఉన్న టెక్నికల్, నాన్-టెక్నికల్ పోస్టులను ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులను పెంపొందించేందుకు ఆసుపత్రి ప్రాంగణంలో వాణిజ్య దుకాణాలను నిర్మించి అద్దెకు ఇవ్వాలనే ప్రతిపాదనపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో టిజి ఎస్ఐడిసి ఈఈ కె.ఎస్.కే. ప్రసాద్ పాల్గొని, ఆసుపత్రి మరమ్మతులు మరియు సివిల్ పనుల అంచనా వ్యయాన్ని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ విస్తరణ పనులు పూర్తయితే వరంగల్ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలు మరింత నాణ్యతతో అందుబాటులోకి రానున్నాయి.

## వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలకు పండ్లు, కోడిగుడ్ల పంపిణీ




**హాసన్ పర్తి, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

హసన్ పర్తిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఉచిత బాక్సింగ్ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ హాసన్ పర్తి ఆధ్వర్యంలో పండ్లు, కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ డి అజిత్ కుమార్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న పిల్లలకు ఉచితంగా అరటి పండ్లు, కోడిగుడ్లు అందజేశారు. గత వారం రోజులుగా ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, శిక్షణ కాలం పూర్తయ్యే వరకు నెలరోజుల పాటు పంపిణీ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నిర్వహిస్తున్న క్రీడా శిక్షణ కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ శీలం నరేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇనుముల కృపాకర్, నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం



**జనగాం, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా అంశాలపై మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సివిల్ సప్లై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా పంట దిగుబడి గణనీయంగా పెరిగిందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సుమారు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, అందులో ఇప్పటివరకు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇంకా మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పూర్తయి సుమారు 30 వేల క్వింటాళ్ల బస్తాలు లోడింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని వెంటనే మిల్లులకు తరలించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఇసుక లారీలను కూడా వినియోగించాలని కలెక్టర్‌కు సూచించారు. అలాగే ఏ రోజు కాంటా అయిన ధాన్యం అదే రోజు లోడింగ్, అన్‌లోడింగ్ జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని మిల్లుల్లో ఖాళీ లేక ధాన్యం బస్తాలను అన్‌లోడ్ చేయడం లేదని, అలాంటి మిల్లుల స్థానంలో ఖాళీ ఉన్న మిల్లులను రీట్యాగ్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ సాగేందుకు అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో వడదెబ్బపై అప్రమత్తం

**ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య**

**హన్మకొండ, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**




హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వడదెబ్బపై హెచ్చరిక జారీ చేయబడింది. వాతావరణశాఖ హెచ్చరికలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎండ తీవ్రత, వేడి గాలులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని తెలిపారు. బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ, తెల్లని రుమాలు, గొడుగు ఉపయోగించాలని, తగినంత నీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు. తెల్లని, వదులైన నూలు దుస్తులు ధరించాలని చెప్పారు. మంచి నీరు, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలుగా శరీర ఉష్ణోగ్రత పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, డీహైడ్రేషన్, గాఢ పసుపు రంగు మూత్రం, అపస్మారక స్థితి వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తరలించి, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని సూచించారు. మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు లేదా ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే 108 అత్యవసర సేవలను సంప్రదించాలని తెలిపారు. అనంతరం సమీప ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీలు, ప్రభుత్వ ఆస్పత్రులు, గ్రామపంచాయతీలలో ఉచిత ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## బీసీ గురుకుల విద్యాసంస్థల మెరుగైన ఫలితాలపై కీలక సమీక్ష సమావేశం

**హైద్రాబాద్, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరం 2026-27కు సంబంధించి విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ఈ నెల 21న హైదరాబాద్లో కీలక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరగనుండగా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బాల మాయాదేవి, ఎంజేపీ సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రిన్సిపాల్స్, ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొననున్నారు. సమావేశంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలపై సమగ్ర సమీక్ష నిర్వహించడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్‌ను సన్మానించనున్నారు. తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల పనితీరును విశ్లేషించి మెరుగుదలకు అవసరమైన చర్యలపై చర్చించనున్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, బోధనా విధానాల్లో మార్పులు, 5వ తరగతి ప్రవేశాలు, బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ, ఇంటర్ మరియు డిగ్రీ అడ్మిషన్ల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అదేవిధంగా గురుకుల విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, భవనాల పరిస్థితి, మరమ్మతులు, భద్రతా ప్రమాణాలు, విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత వంటి అంశాలపై సమగ్ర సమీక్ష జరగనుంది. కామన్ డైట్ మెనూ అమలు, కిచెన్ ఆధునీకరణ, తాగునీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్ల ఏర్పాటు వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి. విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు, తరగతి గదుల్లో ఫర్నిచర్, హాస్టళ్ల నిర్వహణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న “యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్” పురోగతిపై అధికారులు సమీక్ష నిర్వహించనున్నారు.

## జెండా పండుగని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి : కవితక్క

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్ (బంజారాహిల్స్)**



కల్వకుంట్ల కవితమ్మ సమక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ విధి విధానాలు, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ ప్రణాళిక,జెండా గద్దెల నిర్మాణం గురించి కవితమ్మ వివరించడం జరిగింది. టిఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావలసిన అవసరం ఉంది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల భాద్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉంది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దాం అని అన్నారు. అనంతరం బండారి సుమన్, గడ్డం సంతోష్ గౌడ్,మడిపెల్లి సుశీల్ గౌడ్. హరి కొప్పుల చక్రధర్కి తెలంగాణ రక్షణ సేన కండువా కప్పడం జరిగింది.

## కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రారంభం




**కరీంనగర్, 20 మే 2026 (జై భీమ్ న్యూస్)**

మహిళలతో పాటు కిశోర బాలికలు కూడా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 20 నుండి 23 వరకు నిర్వహించనున్న కిశోర బాలికల ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని బుధవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. మెప్మా, వావిలాల ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ చందన కిశోర బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ, 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలికలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సంబంధిత సందేహాల నివృత్తి కోసం మే 23 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ మొలుగు చందన, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ, కొండపాక సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ, మెప్మా సి.ఎల్.ఆర్పీలు జ్యోతి, అర్పిలు, ఆశా వర్కర్లు మరియు పలువురు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ‘కుర్చీ మడతపెట్టి’ ఫేమ్ కుర్చీతాత కన్నుమూత

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

‘కుర్చీ మడతపట్టి’ అనే ఒక్క డైలాగ్‌తో సోషల్ మీడియాలో సంచలనంగా మారిన షేక్ మహ్మద్ పాషా (64) బుధవారం కన్నుమూశారు. ఆయనను అందరూ ‘కుర్చీతాత’ లేదా ‘కాలా పాషా’గా పిలుస్తుంటారు. మంగవారం మధ్యాహ్నం యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్ వద్ద ఎండ తీవ్రతకు తట్టుకోలేక స్పృహతప్పి పడిపోయారు. అపస్మారకస్థితిలో పడిఉన్న ఆయనను యూట్యూబర్ వైజాగ్ సత్య ఇంటికి చేర్చారు. నిన్న సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురై తన ఒడిలోనే ప్రాణాలు వదిలాడని భార్య ఆసియా సుల్తానా కన్నీటి పర్యంతమయ్యారు. వరంగల్‌కు చెందిన పాషా, సుమారు 40 ఏళ్ల క్రితం హైదరాబాద్ వచ్చి రహ్మత్‌నగర్‌లో స్థిరపడ్డారు. ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో కుటుంబ సంభాషణ గురించి చెబుతూ ఆయన వాడిన ‘కుర్చీ మడతపెట్టి’ అనే పదం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ పాప్యులారిటీతో మహేశ్ బాబు నటించిన ‘గుంటూరు కారం’ చిత్రంలోని టైటిల్ సాంగ్‌లో ఇదే పదాన్ని పాడే అవకాశం దక్కించుకున్నారు. ఆ పాటతో ఆయన మరింత ఫేమస్ అయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి





**రోజుకు 20 లక్షల మంది కార్మికులతో పనుల నిర్వహణకు చర్యలు**

**ప్రతి గ్రామంలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి : దాన కిషోర్**

**వరంగల్, 20 మే 2026 (జై భీమ్ న్యూస్)**

నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ నరేగా కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు పనుల్లో పాల్గొంటుండగా వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే ప్రారంభించాలని, ఎంపీడీవోలు రాబోయే 40 రోజులు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించాలని తెలిపారు. పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూసి ఉదయం 5.30 గంటలకే ప్రారంభించి ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్‌కు రూ.408.79 కోట్ల పరిపాలనా అనుమతులు లభించగా, ఇప్పటివరకు రూ.65.20 కోట్ల మేర మాత్రమే క్లెయిమ్ చేయబడిందని, ఇంకా రూ.343.59 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రాబోయే 40 రోజుల్లో ఈ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 41 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, లైవ్ అథెంటికేషన్ సర్వేతో కొత్త అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫేస్ రికగ్నిషన్ విధానం ద్వారా మరణించిన లేదా వలస వెళ్లిన లబ్ధిదారులను గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌పీఏలను సున్నాకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలని సూచించిన దాన కిషోర్, స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్, జెడ్పీసీఓ రామ్‌రెడ్డి, డీపీఓ కల్పన, డీఆర్‌డీఓ నాగపద్మజ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ చోరీ కేసు ఛేదన..

**ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్**



**ఆత్మకూర్, 20 మే 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఆలయ చోరీ కేసును 24 గంటల్లో ఛేదించి ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.2.40 లక్షల విలువైన 1080 గ్రాముల వెండి ఆలయ సామగ్రితో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమవరం ప్రాంతానికి చెందిన కల్లకూరి కిరణ్ బాబు, అనంతపూర్ జిల్లాకు చెందిన సందీప్ కుమార్ ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడెప్పాడు గ్రామంలోని ఆలయంలో చోరీకి పాల్పడ్డారు. ఆలయానికి చెందిన వెండి సామగ్రిని అపహరించినట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన ఆత్మకూర్ పోలీసులు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించారు. అనంతరం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ విచారణలో ప్రధాన నిందితుడు కిరణ్ బాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి 50కి పైగా చోరీ కేసుల్లో పాల్గొన్నట్లు వెల్లడైంది. ఈ సందర్భంగా కేసును వేగంగా ఛేదించి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ మరియు పోలీసు సిబ్బందిని ఏసీపీ సతీష్ బాబు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**హన్మకొండ, 20 మే 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వాటి పురోగతి, బిల్లుల చెల్లింపు, గ్రౌండింగ్ కాని ఇండ్ల గురించిన వివరాలను గృహ నిర్మాణం శాఖ పీడీ సిద్దార్థ నాయక్, అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా లక్ష్యం మూడు వేల నలభై ఐదు కాగా ఇప్పటి వరకు జిల్లాలో రెండు వేల తొంభై పూర్తయ్యాయని పేర్కొన్నారు. జూన్ రెండు నాటికి తొమ్మిది వందల యాభై ఐదు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయడంపై గృహ నిర్మాణ, ఎంపీడీవోలు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, ఎంపీడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

## మడికొండలో స్థల హద్దులు చెరిపివేతపై పోలీసులకు ఫిర్యాదు

**మడికొండ, 20 మే 2026 (జై భీమ్ న్యూస్)**

మడికొండలో స్థల హద్దులు చెరిపివేసి సి.సి. బెడ్‌ను ధ్వంసం చేసిన ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. మడికొండకు చెందిన పొట్లబత్తిని విజయ్‌కుమార్ మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఆయన 2024 అక్టోబర్ 7న డాక్యుమెంట్ నెం.21672/2024 ద్వారా మడికొండ గ్రామ పరిధిలోని సర్వే నెం.1921/ఎ/1/1లో 3025 చదరపు గజాల స్థలాన్ని నరిశెట్టి సుధాకర్, నరిశెట్టి సుషాంత్, గోలి ప్రకాశం తదితరుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి భూమిని సర్వహక్కులతో అనుభవిస్తున్నానని పేర్కొన్నారు. అయితే మే 19, 2026న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తన స్థలంలోని హద్దురాళ్లు, సి.సి. బెడ్‌ను కూల్చివేసినట్లు ఆరోపించారు. ఈ ఘటనను నరిశెట్టి తిరుపతి గమనించి ఫోటోలు తీసి తనకు పంపినట్లు తెలిపారు. ఆ ఫోటోలను పరిశీలించిన నరిశెట్టి సుధాకర్, ఘటనలో పాల్గొన్న వారిని కస్తూరి సతీష్, నాగెల్లి గోపికృష్ణ, తోట వినయ్‌కుమార్, పింగిళి విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల విజయ్‌కుమార్‌లుగా గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా వారు టీఎస్ 03 ఈఆర్ 3366 నంబర్ గల క్రెటా కారుతో పాటు మరో వాహనంలో వచ్చినట్లు తెలిపారు. ఈ ఘటన వల్ల తనకు సుమారు రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నారు. స్థల పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకం, నాలా అనుమతి పత్రాలు, పహాణి కాపీలు తదితర ఆధారాలను పోలీసులకు సమర్పించిన విజయ్‌కుమార్, ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## "కాక్రోచ్ జనతా పార్టీ" పేరిట కొత్త పార్టీ ఏర్పాటు చేసిన నిరుద్యోగి




**ఢిల్లీ 20-మే-2026 (జై భీమ్ న్యూస్)**

నిరుద్యోగులు బొద్దింకల్లా తయారయ్యారని సుప్రీం కోర్టు సీజేఐ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఈ పార్టీ ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన 30 ఏళ్ల యువకుడు అభిజీత్ దీప్కే. సెక్యులర్, సోషలిస్ట్, డెమోక్రటిక్, లేజి తమ నినాదమని, ప్రజల సొమ్ము ఎటు పోతుందో నిలదీసేందుకే పార్టీ పెట్టామని ప్రకటన. ఈ పార్టీలో చేరాలంటే నిరుద్యోగం, సోమరితనం, సోషల్ మీడియాకు అతుక్కొని ఉండటం, వ్యవస్థపై ఆగ్రహాన్ని అద్భుతంగా ఎత్తిచూపే నైపుణ్యం కలిగి ఉండడం లాంటి అర్హతలు కావాలని ప్రకటన. పార్టీ ప్రకటించిన అతికొద్ది రోజులకే దాదాపు లక్షకు పైగా సభ్యత్వాలు నమోదు కావడం గమనార్హం. సీజేపీ పార్టీలో చేరడానికి టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, మరో టీఎంసీ నేత(మాజీ క్రికెటర్), సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజ్ లాంటి పలువురు ప్రముఖులు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని ట్వీట్ చేయడంతో అందరినీ స్వాగతిస్తామని తెలిపిన సీజేపీ. అయితే ఈ పార్టీ నిజంగానే రాజకీయ పార్టీగా మారి దేశంలో జెన్జీ ఉద్యమంగా ఉద్భవిస్తుందా అని చర్చించుకుంటున్న రాజకీయ నిపుణులు. ఎలా పనిచేయాలి అనే దానిపై త్వరలో ఆన్ లైన్ సదస్సు నిర్వహిస్తామని చెప్పారు.

## పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి కేసు.. వివరాలు వెల్లడించిన ఎస్పీ

**విశాఖపట్నం, జై భీమ్ న్యూస్**

పాస్టర్ అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం అవాస్తవమని, దీనికి సంబంధించి 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల చింతపల్లి పరిసర ప్రాంతాల్లో తన కారుపై గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని, తృటిలో తాను ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని అభినయ్ దర్శన్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఇదంతా నాటకమని పోలీసులు విచారణలో గుర్తించారు. ఈ కేసు వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మీడియాకు వివరించారు. కల్పిత దాడి ఘటనలో 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇందులో ఏ1గా పాస్టర్ అభినయ్ దర్శన్ ఉన్నట్లు వెల్లడించారు. ఏ2గా బిల్లా కిరణ్, ఏ3గా కె. బెన్హర్, ఏ4గా భానుప్రసాద్ పేర్కొన్నారు. దాడికి సహకరించిన వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, సత్యరాజు, ఇంద్రకుమార్‌లపై కూడా కేసులు నమోదు చేశామని అన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారనే అభియోగంపై కూడా కేసులు పెట్టామని అన్నారు. అభినయ్ దర్శన్‌పై గతంలోనూ కేసులు ఉన్నాయని ఎస్పీ వెల్లడించారు. వరకట్నం, యువతిని వేధించిన కేసులు ఉన్నట్లు చెప్పారు.

## బండి మంత్రి పదవికి ఉద్వాసన!



**ఢిల్లీ 20-మే-2026(జై భీమ్ న్యూస్)**

ఢిల్లీ పర్యటనలో బండి సంజయ్ కొడుకు పోక్సో కేసు వ్యవహారం, పార్టీకి జరుగుతున్న నష్టం గురించి అధిష్టానానికి వివరించిన బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు. పార్టీకి నష్టం జరిగిందని తీవ్ర అసహనంతో ఉన్న అధిష్టానం. రేపు సాయంత్రం మోడీ అధ్యక్షతన జరిగే మినిస్టర్ ఆఫ్ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం. 2014 నుండి సీనియర్ మంత్రులు, రాజ్యసభ పదవీ కాలం పూర్తవుతున్న మంత్రులు, పనితీరు సరిగా లేని మంత్రులు ఇలా మూడు కేటగిరీ లుగా విభజించి 25 నుండి 30 మందికి ఉద్వాసన ఉండబోతుందని సమాచారం. మరోవైపు ఈరోజు బల ప్రదర్శన కోసం పార్టీ ఆఫీసుకు వెళ్ళిన బండి సంజయ్‌కు హ్యాండ్ ఇచ్చిన బీజేపీ జనరల్ బాడీ. మద్దతుగా పార్టీ ఆఫీసుకు రాని వైస్ ప్రెసిడెంట్లు, జెనరల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు, ఆఫీస్ బేరర్లు. గంగిడి మనోహర్ రెడ్డి ద్వారా నిన్నటి నుంచి రమ్మని ఎంత బతిమాలినా ఎవరూ రాకపోవడంతో చివరికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డిని, తన అనుచరులను తీసుకొని వెళ్ళిన బండి సంజయ్.

## రూ.30 వేల లంచం తీసుకుంటూ మహిళా ఎస్సై రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్..!

**సికింద్రాబాద్ 20-మే-2026 (జై భీమ్ న్యూస్)**



సికింద్రాబాద్ బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడిలో మహిళా ఎస్సై లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటన కలకలం రేపింది. ఓ కేసు విషయంలో నిందితులను ఇబ్బందులకు గురి చేయకుండా ఉండేందుకు రూ.30 వేల లంచం డిమాండ్ చేసిన మహిళా ఎస్సై నందిత, ఏసీబీ అధికారుల వలలో చిక్కింది.వివరాల్లోకి వెళితే.. కేసులో సహకారం అందిస్తూ ఇబ్బందులు కలిగించకుండా ఉండేందుకు ఎస్సై నందిత బాధితుల నుంచి రూ.30 వేల లంచం కోరినట్లు సమాచారం. దీంతో బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చు పన్నారు. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లోనే కానిస్టేబుల్ విజయ్‌తో కలిసి రూ.30 వేల నగదు స్వీకరిస్తుండగా మహిళా ఎస్సై నందితను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌ను ఏసీబీ డీఎస్పీ చలసాని శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిసింది. ఘటన అనంతరం ఏసీబీ అధికారులు పోలీస్ స్టేషన్‌లో సోదాలు చేపట్టారు. స్టేషన్‌లోని సిబ్బంది సెల్‌ఫోన్లు సైతం స్వాధీనం చేసుకుని పలు కీలక వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. లంచం వ్యవహారంలో మరెవరైనా పాత్ర ఉందా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది. పోలీస్ స్టేషన్‌లోనే అవినీతి ఆరోపణలతో ఎస్సై పట్టుబడడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

## గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?


ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి. జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిఫుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు. చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చుని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది



మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

## పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

## పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు. కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



## జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు. రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ఆసుపత్రి వద్ద కెమెరాలు చూసి చిర్రెత్తిపోయిన సల్మాన్ ఖాన్

**ముంబై ఆసుపత్రి వద్ద పాపరాజీపై సల్మాన్ ఆగ్రహం**
**'పాగల్ హో క్యా?' అంటూ ఫొటోగ్రాఫర్లపై ఫైర్**
**సల్మాన్ హెచ్చరికతో క్షమాపణలు చెప్పి వీడియో ఆపేసిన పాపరాజీ**



బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ పాపరాజీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముంబైలోని ఓ ఆసుపత్రి వద్ద తనను చుట్టుముట్టిన ఫొటోగ్రాఫర్ల తీరుపై మండిపడ్డాడు. 'మీకు పిచ్చెక్కిందా?' (పాగల్ హో క్యా?) అంటూ సీరియస్ అయ్యాడు. ఈ ఘటన మంగళవారం ముంబైలోని మహిమ్ ప్రాంతంలో ఉన్న హిందూజా ఆసుపత్రి వద్ద చోటుచేసుకుంది. ఆసుపత్రి నుంచి బయటకు వస్తున్న సల్మాన్‌ను ఫొటోగ్రాఫర్లు చుట్టుముట్టారు. ఆయన తన కారు వైపు వెళ్తుండగా ఒక్కసారిగా ఆగి వెనక్కి తిరిగి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. పద్ధతిగా ప్రవర్తించాలని హెచ్చరించాడు. సల్మాన్ తీవ్ర స్వరంతో మాట్లాడటంతో ఫొటోగ్రాఫర్లు వెంటనే క్షమాపణలు చెప్పి వీడియో తీయడం ఆపేశారు. అయితే, సల్మాన్ ఖాన్ ఎవరిని పరామర్శించడానికి ఆసుపత్రికి వెళ్లారనే విషయంపై స్పష్టత రాలేదు. కాగా, తాను ఒంటరిగా ఉన్నానంటూ వస్తున్న వార్తలపై సల్మాన్ ఇటీవల స్పందించిన విషయం తెలిసిందే. తనకు పెద్ద కుటుంబం, స్నేహితులు ఉన్నారని, తాను ఒంటరిని కాదని స్పష్టం చేశాడు. కొన్నిసార్లు ఎక్కువ మందితో ఉండి తన సోషల్ బ్యాటరీ అయిపోతుందని, అందుకే కొంత 'మీ టైమ్' తీసుకుంటానని తన ఎక్స్ ఖాతాలో వివరించాడు. ఈ నేపథ్యంలోనే ఆయన పాపరాజీపై అసహనం వ్యక్తం చేసి ఉండవచ్చని భావిస్తున్నారు

# భోపాల్ లో 'పెద్ది' ఈవెంట్ కోసం రూ.150 కోట్లతో కళ్లు చెదిరే ఏర్పాట్లు!

**ఈ నెల 23న బీహెచ్ఈఎల్ దసరా గ్రౌండ్స్‌లో**
**ఈ మెగా ఈవెంట్**
**మెగా వేడుకలో రెహ్మాన్ లైవ్ ఫర్మార్మెన్స్**
**ఈవెంట్ కోసం రూ.150 కోట్ల ఎక్విప్‌మెంట్ తరలింపు**

రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చే నెలలో విడుదలవుతున్న 'పెద్ది' చిత్రానికి సంబంధించి, ఈ నెల 23వ తేదీన భోపాల్ వేదికగా జరగబోయే మ్యూజికల్ ఈవెంట్ వైపు అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ ఈవెంట్ కోసం మేకర్లు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. 'పెద్ది' చిత్రానికి ఎ.ఆర్.రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ క్రమంలో మే 23న జరగనున్న మెగా వేడుకలో రెహ్మాన్ లైవ్ పెర్మార్మెన్స్ ఇవ్వబోతున్నారు. ఈ లైన్ కాన్సర్ట్ కోసం మన దేశంలో ముందెన్నడు ఉపయోగించని అత్యంత ఖరీదైన సాంకేతికతను, మ్యూజిక్ ఎక్విప్‌మెంట్స్‌ను వాడుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనిని ముంబై నుంచి భోపాల్ తరలిస్తున్నారు. అయితే దీనికి అద్దె రూపంలో రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నారని తెలుస్తోంది. మే 23వ తేదీన సాయంత్రం 5 గంటలకు భోపాల్‌లోని బీహెచ్ఈఎల్ దసరా గ్రౌండ్స్‌లో ఈ మెగా ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్ సందర్భంగా చిత్రానికి సంబంధించి స్పెషల్ సాంగ్‌ను లాంచ్ చేయనున్నారు. 'యూవీ మీడియా సంస్థ' ఈ ఈవెంట్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను చూడాలనుకునే వారికి రేపటి నుంచి ఈవెంట్ జరిగే వేదిక వద్ద ఉచిత పాస్‌లను పంపిణీ చేస్తారు.




# ప్రతిసారి మగాడిదే తప్పని చెప్పలేం



తమిళ చిత్ర పరిశ్రమలో (కోలీవుడ్) నటుడు జయం రవి విడాకుల వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారడమే కాకుండా, పరిశ్రమలోని ప్రముఖులు ఆయనకు అనుకూలంగా, వ్యతిరేకంగా చీలిపోయే పరిస్థితిని తెచ్చింది. విడాకులు మంజూరయ్యే వరకు తాను సినిమాల్లో నటించనని, తన చిత్రాలను విడుదల చేయనివ్వనని జయం రవి ప్రకటించడం, పెళ్లయిన నాటి నుంచి తాను నరకం అనుభవించానని మీడియా ముందు కన్నీరు పెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనికి తోడు, జయం రవితో లింక్ చేస్తూ ప్రచారంలోకి వచ్చిన గాయని కెనీషా.. నాటకీయంగా ఆయనతో తన అనుబంధానికి ఫుల్ స్టాప్ పెట్టేశానని ప్రకటించింది. మరోవైపు జయం రవి భార్య ఆర్తి 'నిద్రపోతున్న సింహాన్ని లేపవద్దు' అంటూ హెచ్చరించడం, ఆమెకు సీనియర్ నటి ఖుష్బూ మద్దతుగా నిలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో ఒకప్పటి కథానాయిక మీరా చోప్రా జయం రవికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. జయం రవితో సౌత్ సినిమాల్లో నటించే సమయం నుంచి తనకు మంచి పరిచయం ఉందని మీరా చోప్రా గుర్తుచేసుకున్నారు. జయం రవి విడాకుల వార్తలపై స్పందిస్తూ.. "ప్రతిసారి తప్పు మగవాడిదే అని చెప్పలేం. మహిళల పక్షాన ఉన్న చట్టాలను కొందరు దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను కూడా నేను చూశాను. కాబట్టి పురుషుడి వైపు ఉన్న వాదనను కూడా వినాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాకు తెలిసినంత వరకు జయం రవి చాలా మంచి వ్యక్తి. ఆయన విషయంలో నిజం గెలుస్తుందని, న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నాను" అని ఎక్స్ వేదికగా జయం రవికి పూర్తి మద్దతు ప్రకటించారు. మీరా చోప్రా సినీ నేపథ్యం: దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎస్.జె. సూర్య దర్శకత్వంలో వచ్చిన 'అన్బే ఆరుయిరే' చిత్రంతో మీరా చోప్రా కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తెలుగులో 'బంగారం', 'వాన' వంటి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. గతంలో ఒక సినిమా దర్శక, నిర్మాతలపై ఆమె చేసిన పోరాటం అప్పట్లో మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ఆ తర్వాత దక్షిణాది చిత్రాలకు దూరమై బాలీవుడ్ (హిందీ) వైపు దృష్టి సారించిన ఆమె, ఇటీవల విడుదలైన సైలెంట్ మూవీ 'గాంధీ టాక్స్'కు నిర్మాణ భాగస్వామిగా కూడా వ్యవహరించారు.

# నా తమ్ముడిని నేనే ఏడిపిస్తా..

**వేరే వాళ్లకి ఆ ఛాన్స్ లేదు: కయాదు లోహర్**

తన తమ్ముడిపై ఉన్న ప్రేమను చాటుకుంటూ నటి కయాదు లోహర్ పెట్టిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తమ్ముడి పుట్టినరోజు సందర్భంగా ఆమె చేసిన ఎమోషనల్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. "హ్యాపీ బర్త్‌డే నా బేబీ బ్రదర్. నువ్వు ఎంత పెరిగినా నాకు ఎప్పటికీ చిన్న పిల్లాడివే. జీవితంలో ఏది కాకముందే నేను మొదటగా ఒక అక్కనయ్యాను" అని కయాదు తన పోస్టులో పేర్కొంది. "నీకు అక్కగా ఉండటం ఒక ఫుల్‌టైమ్ జాబ్ లాంటిది. నువ్వు వినకపోయినా నీకు సలహాలు ఇవ్వడం, అందరి నుంచి నిన్ను కాపాడటం, చివరకు నేనే కరెక్ట్ అని గుర్తుచేయడం నా పని. నేను నిన్ను ఏడిపించినా, నీతో గొడవపడినా అది అక్కగా నాకున్న ప్రత్యేక హక్కు. నా తమ్ముడిని నేను తప్ప ఇంకెవరూ ఇబ్బంది పెట్టడానికి వీల్లేదు" అని సరదాగా రాసుకొచ్చారు. చివరగా, "జీవితంలో నువ్వు ఎక్కడికి వెళ్లినా నీ వెనకాలే ఉండి నిన్ను కాపాడుతూ, నీకు అండగా నిలుస్తూ, నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను" అని తన ప్రేమను చాటుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, కయాదు లోహర్ ప్రస్తుతం జీవీ ప్రకాష్ హీరోగా నటిస్తున్న 'ఇమ్మోర్టల్' అనే హారర్ థ్రిల్లర్ చిత్రంలో నటిస్తోంది. మారియప్పన్ చిన్న దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయినట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉంది. రొమాంటిక్, కామెడీతో మొదలై, చివర్లో గబ్బిలం ముఖంతో ఉన్న ఓ భయంకరమైన రూపంతో హారర్ జోనర్‌లోకి వెళ్లడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రంలో టీఎం కార్తీక్, ఆదిత్య కతిర్, సునీత శ్రేష్ఠ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

